**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.04.2018.**

# ఆన్ లైన్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

హలో, మాదోక ప్రముఖ కంపెని, మేము లాటరీ తీసాము దానిలో మీరు అధిక మొత్తంలో నగదును గెలుచుకున్నారు అంటు ఒక మెసేజ్ వస్తుంది. ఆ డబ్బు మీకు చేరాలంటే మీవివరాలు మరియు కొంత నగదు చెలించ వలసి ఉంటుంది అని ఒక మెయిల్ ఇచ్చిస్తారు. అది నమ్మి నగదు పంపారో అంతే సంగతులు. డబ్బురాకపోగా ఇంక కొంత సోమ్ము పంపించాలని మళ్ళీ మెసేజ్ వస్తుంది ఇట్లా ఎంతో మంది ప్రజలు మన కళ్ళముందు మోసపోతున్నారు.

ఈ సైబర్ నేరాలు దృష్టికి రాగానే విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ఈ మద్య జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో ది.06.02.2018వ తేది ఉదయం 11.00 గంటల సమయంలో ఉయ్యూరు సర్కిల్ తోట్టవల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మహిళకి రూ.5 కోట్ల 35 లక్షలు లక్కీ డ్రా వచ్చినట్లుగా ఫిర్యాదు ఫోన్‌కు మోసపూరితమైన మెసేజ్‌లు పెట్టి ఆమె వద్ద నుండి మూడు దఫాలుగా రూ.1,61,000 వరకు వారి అకౌంట్‌లో డిపాజిట్ చేయించుకుని మోసం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోట్లవల్లూరూ పోలీసువారు కేసునమోదు చేసి సైబర్ నేరగాళ్ళను పట్టుకునేందుకు ఈ కేసును ఒక ఛాలంజ్‌గా తీసుకున్న విజయవాడ నగర పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టిన తోట్లవల్లూరు పోలీసులు సైబర్ నేరానికి పాల్పడిని ఇద్దరు నిందితులను ది.27.04.2018వ ఉదయం 11.30 గంటలకు ఉయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారు అరెస్ట్ చేయడమైనది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) ఉత్తరప్రదేశ్, భగ్పత్ జిల్లా, బుధేరా గ్రామమునకు చెందిన సోను కుమార్ (25 సం॥)**

**2) ఉత్తరప్రదేశ్, భగ్పత్ జిల్లా, ఒసిక్క గ్రామమునకు సి.చమాల్‌కు చెందిన అరుణ్ కుమార్ (27 స॥)**

వివరాల్లోకి వెళ్ళితే.. పై నిందితులు యూపిస్టేట్‌లోని భగ్పత్ జిల్లా బుధేరా గ్రామం మరియు ఒస్సికా గ్రామానికి చెందిన వారు, వీరు అక్కడి స్థానిక శ్రీ నెహ్రూ స్మారక జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ వరకు చదువుకున్నారు. వీరికి కంప్యూటర్ మరియు ఇంటర్నెట్ ఆన్లైన్ బ్యాంకింగ్‌లో మంచి ప్రావిణ్యం వున్నది. అదే అదునుగా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో వివిధ వ్యక్తుల ఫోన్ నంబర్స్‌ను సేకరించి వారికి పెద్ద మొత్తంలో అనగా కోట్ల రూపాయల్లో విదేశి లాటరీ గెలుచుకున్నారని లేదా ఖరీదైన కారు గెలుచుకునట్లుగా ఆశచూపించి ఆ ఫోన్ నెంబర్‌లకు సెల్ ఫోన్ నెట్ వర్క్ ప్రోవైడర్‌ల నుండి విదేశి కంపనీల పేరుతో ఉన్న మోసపూరితమైన టెక్స్ట్ మెసేజ్ పంపిస్తారు. ఆ మెసేజ్‌లకు స్పందిచిన వారి వద్ద నుండి కొన్ని వ్యక్తిగత వివరాలను సేకరించి గెలుచుకున్న బహుమతి విదేశి కరెన్సీ విదేశి వస్తువులు కావటం వలన అవి మీకు రావాలంటే ముందుగా ఫ్లైట్ ఛార్జీలు, కస్టమ్స్ ఛార్జీలు, పార్సిల్ ఛార్జిలు చెల్లించవలసి వస్తుందని చెప్తారు. ఈ విధంగా వారి వద్ద నుండి డబ్బులు చెల్లించ వలసి ఉంటుందని వారికి చెప్పి వారు చెప్పిన బ్యాంకు ఎకౌంటులో డబ్బులు వేయమని చెప్పి వారిని మోసం చేస్తారు.

**(మిగతాది తరువాత పేజీలో..)**

ఈ కేసు దర్యాప్తులో భాగంగా పైన తెలిపిన ముద్దాయిలను అరెస్ చేసి విచారించగా వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో సుమారు 345 మందితో కాంటాక్ట్ అయినట్లు, ఇప్పటివరకు తెలిసిన వివరాల ప్రకారం వారిలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు, అలానే వైజాగ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు సుమారు రూ.3,00,000ల వరకు మోసపోయినట్లు గుర్తించట జరిగింది. వీరి దర్యాప్తులో తేలిన వేరే భాదితుల వివరాల మేరకు ఉయ్యూరు పోలీసులు వారిని ప్రశ్నించగా, వారుకూడా ఇదే విదంగా డబ్బును పోగొట్టుకున్నట్లు తెలిపినారు. వారిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని సూచించడమైనది.

ఈ సూచినల మేరకు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా క్రైమ్.నెం.168/2018 ఆఫ్ పటాన్‌చేరు పోలీస్ స్టేషన్ హైదరాబాద్‌లో మరియు క్రైమ్.నెం.243/2018 ఆఫ్ గాజువాక పోలీస్ స్టేషన్ వైజాగ్‌లో కేసులు నమోదు అయ్యాయి. వారి వద్ద నుండి పైన తెలిపిన తోట్లవల్లూరు కేసుకు సంబంధిచి రూ.1,60,000లు 15 బ్యాంక్ ఎకౌంట్స్‌ను మరియు 5 మొబైల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేరాలలో పైన అరెస్ట్ కాబడిన వ్యక్తులే కాకుండా మరో ఇద్దరు వ్యక్తుల ప్రమేయం కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. ముద్దాయిలకు సంబంధించిన 15 అనుమానాస్పద బ్యాంక ఎకౌంట్స్‌ను గుర్తించి వాటిలో 8 ఎకౌంట్‌ల వివరాలు సేకరించి ఆయా ఎకౌంట్‌లలో ఉన్న రూ.50,000ల నగదును సీజ్ చేయడం జరిగింది. అలానే ఆయా బ్యాంకు ఎకౌంట్‌లలో రూ.44 లక్షల అనుమానాస్పద నగదు లావాదేవీలను గుర్తించి, వాటిపై మిగిలిన 7 బ్యాంకు ఎకౌంట్‌ల గురించి వివరాలు సేకరించడం జరుగుతుంది. ఈ విధంగా నేరాలు చేయుటకు ముద్దాయిలు ఫేక్ ఐడీలను సేకరించటం వాటితో నకిలీలను సృష్టించి భాధితులను మోసం చేస్తునట్లుగా గుర్తించడం జరిగింది. ఈ కేసులో పూర్తి వివరాలను సేకరించుటకు, మిగిలిన ముద్దాయిలను పట్టుకునేందుకు ముమ్మరమైన దార్యాప్తు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా విజయవాడ పోలీసు ప్రజలకు తెలియచేయునది ఏమనగా ఇలాంటి అనుమానపు మెసేజ్‌లకు స్పందించి మోసపోవద్దనీ, ఒక వేళ ఇలాంటి మోసమే జరిగినట్లైయితే తక్షణమే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవలసినదిగా సూచించడమైనది.

-- xx --